# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
8-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 356

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

ఇది సిగ్గుచేటైన విసయంగా పరిగణిస్తున్నాం

ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం

2లో



## అంతర్జాతీయ సంతాలి సభ వేదిక మార్పు

రాష్ట్రపతిని స్వాగతించని మమత, మంత్రులు

బెంగాల్ వ్యవహారంపై బహిరంగంగానే ముర్ము అసహనం

మమత తన చిన్న చెల్లెలంటూ కితాబు

2లో

## విడాకులు వచ్చేవరకు విజయ్ ఇంట్లోనే ఉంటాను

అలా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వండి

కోర్టును కోరిన విజయ్ భార్య సంగీత

తన వ్యక్తిగత జీవిత చికాకులపై స్పందించిన విజయం

కార్యకర్తలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాని సూచన



చెన్నై,మార్చి7: తమిళ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ పిటిషన్ వేసిన ఆయన భార్య సంగీత తాజాగా



## శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత

130 మంది మావోయిస్టులు లొంగుబాటు

గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్

ఆయుధాలను అప్పగించిన మావోలు

లొంగిన వారికి హోదాను బట్టి నగదు ప్రోత్సాహకం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):**ాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు.

- మిగతా 2వ పేజీలో

# వంటింటిపై పిడుగు

భారత్ పై పడిన ఇరాన్ యుద్ధ ప్రభావం... ఎల్పీజీ గ్యాస్ ధర భారీగా పెంపు

- రూ.60 పెరిగిన వంటగ్యాస్ సిలిండర్ ధర
- హైదరాబాద్‌లో రూ.965కు చేరిన బండ
- వాణిజ్య సిలిండర్‌కు రూ.115 పెరుగుదల
- రాష్ట్ర ప్రభుత్వంపైనా అదనపు భారం



**ఊహించిందే జరిగింది. ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల ప్రభావం భారతీయుల వంటింటిపై పడింది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో చమురు మార్కెటింగ్ సంస్థలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ధరను భారీగా పెంచేశాయి. 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరను రూ.60, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.115 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి.**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దీంతో హైదరాబాద్‌లో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.965కు పెరిగింది. దేశ రాజదాని ఢిల్లీలో రూ.913, ముంబైలో 912.50, కోల్‌కతాలో రూ.930, చెన్నైలో రూ.928.50కు చేరాయి. పెరిగిన ధరలు శుక్రవారం అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. ఇక 10 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర హైదరాబాద్‌లో ఏకంగా రూ.2105.50కు పెరిగింది. నిజానికి ఎల్పీజీ గ్యాస్ ధర గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటిదాకా పెరగలేదు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధిని ఇరాన మూసివేయడంతో చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి.. దాని ప్రభావం గ్యాస్ ధరలపై పడింది. అయితే గ్యాస్ ధరల తాజా పెరుగుదల పెద్దగా ప్రభావం చూపించేది కాదని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. నలుగురు సభ్యులున్న కుటుంబం ఏడాదికి 4-5 సిలిండర్లు వినియోగిస్తుందనుకుంటే.. రోజుకు 80 పైసలు మాత్రమే పెరిగినట్లవుతుందని, కుటుంబంలోని ఒక్కో వ్యక్తిపై

- మిగతా 2వ పేజీలో




## ప్రపంచ దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర

ఎక్కడికి వెళ్లినా భారతీయ నిపుణులు కనిపిస్తారు

- గ్రీన్ ఎనర్జీలో స్వయం సమృద్ధితో పాటు, ఎగుమతికి అవకాశం
- త్వరలో రివర్స్ మైగ్రేషన్ కూడా సాధ్యమే
- సంతానోత్పత్తిని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది
- ఢిల్లీ సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

2లో

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' ప్రారంభమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు. గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమిలో దేశం సాధించబోతున్న ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా

కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు



కరీంనగర్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని..

## వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

- నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ
- విధివిధానాలు తయారుచేయాలి
- ఏప్రిల్ నెలాఖరు వరకు పచ్చిరొట్ట విత్తనాలను సిద్ధం చేయాలి
- రెడ్కో సహకారంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- ఖరీఫ్ సీజన్ కోసం ముందుగానే ఎరువులు
- అధికారులను అదేశించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని

2లో



## మంటల్లో టెహ్రాన్ విమానాశ్రయం

- 16 విమానాలు ధ్వంసం: ఇజ్రాయెల్
- దుబాయ్ ఎయిర్‌పోర్టుపై ఇరాన్ దాడులు
- ఇరాక్‌లో సైనిక విమానాశ్రయంపై కూడా
- మీపై దాడులు చేసినందుకు క్షమించండి
- గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుని విజ్ఞప్తి
- ఇది ఇరాన్ ఓటమి ప్రకటనే: ట్రంప్
- అమెరికా సేనలను కవ్వించిన ఐఆర్‌జీసీ
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం




# వంటింటిపై పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

రోజుకు 20 పైసలు మాత్రమే అదనపు భారం పడుతుందని విశ్లేషిస్తున్నాయి. పైగా, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే.. మన దేశంలో గ్యాస్ ధరలు చాలా తక్కువగా ఉన్నాయని చెబుతున్నాయి.

**పెట్రోలు, డీజిల్ ధరలు పెరగవు..!**

ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయన్న ఆందోళన దేశ ప్రజల్లో నెలకొంది. అయితే ఈ ధరలు పెరగబోవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశంలో ఇంధన నిల్వలు మెరుగుపడుతున్నాయని, హోర్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా క్రూడాయిల్ దిగుమతిని 10 శాతం పెంచుకున్నామని, ఇంతకుముందు 60 శాతంగా ఉన్న దిగుమతులు ప్రస్తుతం 70 శాతానికి పెరిగాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఈ చర్య దేశంలో ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసి.. ధరలు పెరగకుండా నిరోధిస్తుందని తెలిపాయి. కాగా, ప్రపంచ ఇంధన మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు దేశంలో ఇంధన నిల్వల కొరత లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పెట్రోలియం, సహజ వాయువు శాఖల మంత్రి హర్దీప్‌సింగ్ పురి శుక్రవారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇండియన ఆయిల్ కార్పొరేషన కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది.

**రూ.500కే సిలిండర్‌తో రాష్ట్ర ప్రభుత్వంపైనా భారం**

చమురు సంస్థలు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరను పెంచడంతో వినియోగదారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వంపైనా అదనపు భారం పడనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 'రూ.500కే గ్యాస్ సిలిండర్' పథకాన్ని అమలు చేస్తుండడమే ఇందుకు కారణం. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రేవంత్ సర్కారు 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా దీనిని అమలు చేస్తోంది. 2024 ఫిబ్రవరి 27న ఈ పథకాన్ని ప్రారంభించింది. అప్పట్లో గ్యాస్ సిలిండర్ ధర రూ.825 ఉండేది. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకమైన 'ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన' కింద రూ.47.50 సబ్సిడీ సొమ్ము వినియోగదారుల ఖాతాల్లో చేరుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ.327.50ను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేది. ఇలా రూ.375 సబ్సిడీ రూపంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యేవి. 'మహాలక్ష్మి' పథకం కింద రాష్ట్రంలో 39 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో ప్రతినెలా కనీసం 25 లక్షల మంది అయినా సిలిండర్లను బుక్ చేస్తుంటారు. ఈ లెక్కన ప్రతినెలా రూ.100 కోట్ల వరకు సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయాల్సి ఉంటుంది. తాజాగా సిలిండర్‌పై రూ.60 పెరగడం, సర్కారు మాత్రం రూ.500కే సిలిండర్ ను ఇవ్వాల్సి ఉండడంతో.. పెరిగిన మొత్తాన్ని ప్రభుత్వమే భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మొత్తం అదనంగా నెలకు రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు అవుతుందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా సర్కారుపై నెలవారీ భారం రూ.115-120 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం లబ్ధిదారులకు సబ్సిడీని గత ఐదు నెలలుగా వారి ఖాతాల్లో జమ చేయడంలేదు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి ప్రకటనా చేయకపోవడంతో ఈ సబ్సిడీని ఉంచుతారా? ఎత్తేస్తారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# మంటల్లో టెహ్రాన్ విమానాశ్రయం

(మొదటి పేజీ తరువాయి)

దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధ కల్లోలం నానాటికీ పెరుగుతూనే ఉంది. శనివారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కనీవినీ ఎరగని స్థాయిలో దాడులకు దిగాయి. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై భారీగా క్షిపణులు, బాంబులతో విరుచుకుపడ్డాయి. దాంతో విమానాశ్రయం, పరిసర ప్రాంతాలు దద్దరిల్లిపోయాయి. ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ విభాగానికి చెందిన 16 విమానాలను ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. హెజ్బొల్లా తదితర గ్రూపుల నుంచి ఆయుధాలు, నిధుల సేకరణకు ఆ విమానాలను ఇరాన్ వినియోగిస్తోందని ఆరోపించింది. విమానాశ్రయ సమీపంలోని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఎయిర్ డిఫెన్స్ కమాండ్ సెంటర్ కూడా దాడుల్లో ధ్వంసమైంది. ఇస్ఫహాన్‌లోని అణు కేంద్రంపైనా బాంబుల వర్షం కురిసింది. ఒక్క రోజులోనే ఇరాన్‌వ్యాప్తంగా 400కు పైగా లక్ష్యాలపై దాడులు చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. వారం రోజుల్లో ఇరాన్‌లో 3,000కు పైగా లక్ష్యాలను ధ్వంసం చేశామని అమెరికా వెల్లడించింది. వాటిలో కీలకమైన కమాండ్ సెంటర్లు, సైనిక ప్రధాన కార్యాలయాలు, క్షిపణి కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల వంటివి ఉన్నట్టు పేర్కొంది. ఇరాన్‌లో మృతుల సంఖ్య 1,332కు పెరిగినట్టు ఐరాసలో ఆ దేశంలో రాయబారి ఆమిర్ సయీద్ ఇరవనీ తెలిపారు. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై తీవ్రస్థాయిలో ప్రతి దాడులకు దిగింది. దుబాయ్ విమానాశ్రయంపై మరోసారి డ్రోన్ దాడి చేసింది. దాంతో రన్‌వేకు అతి సమీపంలో పలుచోట్ల పొగ భారీగా పైకెగసిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. బాంబు సైరన్లు మోగడంతో ప్రయాణికులు విమానాశ్రయంలోని ట్రెయిన్ టన్నెళ్లలోకి పరుగులు తీశారు. విమానాశ్రయం నుంచి విమాన సర?వసులు కొద్ది గంటల పాటు నిలిచిపోయాయి. దుబాయ్‌వ్యాప్తంగా పలుచోట్ల భారీ పేలుళ్లు విని?పంచాయి. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోనూ ఓ సైనిక విమానాశ్రయంపై డ్రోన్ దాడి జరిగింది. అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. లెబనాన్‌పై కూడా ఇజ్రాయెల్ దాడులను మరింత తీవ్రతరం చేసింది. తూర్పు ప్రాంత నగరమైన నబిషిట్, పరిసరాల్లో కనీసం 47 మంది వాటికి బలయ్యారని లెబనాన్ ఆరోగ్య శాఖ పేర్కొంది. 40 మందికి పైగా గాయపడ్డట్టు తెలిపింది. తమ దేశంలో ఇప్పటిదాకా మృతుల సంఖ్య 300 దాటినట్టు వెల్లడించింది. హెజ్బొల్లా దాడుల్లో తమ సైనికులు ఐదుగురు గాయపడ్డట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ దాడుల్లో ఇజ్రాయెల్లో ఇద్దరు మరణించినట్టు తెలుస్తోంది.

**ఆ దేశాలపై దాడులు చేయబోం: పెజెష్కియాన్**

ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులను ఎదుర్కొనే క్రమంలో గల్ఫ్ దేశాలపైనా దాడులకు దిగినందుకు వాటికి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ క్షమాపణలు తెలిపారు. తమకసలు వాటిపై దండెత్తే ఉద్దేశమే లేదన్నారు. "ఆ దేశాల నుంచి తమపై దాడులు జరిగితే తప్ప ఇకనుంచి వాటిపై దాడికి దిగబోం. మా నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది"అని ప్రకటించారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసినట్టుగా ఆ దేశానికి లొంగిపోయే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ఃూష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు. పూర్తి వివరాలు వీడియోలో చూడండి. తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో రైఫిళ్లు ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది.తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యులకు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

## రైతుబంధు కానీ ఇప్పడు

(మొదటి పేజీ తరువాయి)

తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## ప్రపంచ దేశాల అభివృద్ధిలో భారీతీయుల పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ-అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజన్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఏఐ , క్వాంటం ఏఐ అల్గారిథమ్స్ రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి నిదర్శనంగా ఇటీవల శిక్షణ కోసం పిలుపునిస్తే 50 వేల మంది యువత రిజిస్టర్ చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. దేశం ఎదుర్కోబోతున్న 'ఏజింగ్' అంటే వృద్ధాప్య జనాభా సమస్యపై చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాను, ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి 'జనాభా నిర్వహణ' గురించి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్ధతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్ధంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఃూనున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహంన్యూఢిల్లీ,మార్చి7(ఆర్ఎన్ఎ): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమబెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు. 'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో ఆపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు.ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి సిలిగురికి వెళ్లారు.

## అంతర్జాతీయ సంతాలి సభ వేదిక మార్పు

**కోల్‌కతా,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం నాడు నార్త్ బెంగాల్‌లో అంతర్జాతీయ సంతాలి సదస్సును ప్రారంభించారు. అయితే తన పర్యటనలో పలు ప్రోటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసు కోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. భద్రతా కారణాల పేరుతో బిధాన్‌నగర్‌లో జరగాల్సిన సదస్సు వేదకను బాగ్‌డోగ్రా ఎయిర్‌పోర్ట్ సమీపంలోని గోసాయిపూర్‌కు మార్చడం, వేదక చిన్నది కావడంతో గిరిజన కమ్యూనిటీకి చెందిన వారు పెద్దసంఖ్యలో రాలేకపోవడం వంటివి చోటుచేసుకున్నాయి. విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు రాకుండా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, ఆమె మంత్రులు దూరంగా ఉండిపోయారు. రాష్ట్రపతికి సిలిగురి మేయర్ దేవ్ స్వాగతం పలికారు. సభావేదిక మార్పుపై ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. ఇక్కడకు రావడం చాలా ఈజీగానే వచ్చానని, అయితే జనసమ్మర్ధం ఎక్కువగా ఉంటుందనే కారణంగా వేదికను మార్చినట్టు అధికార యంత్రాంగం చెప్పిందని తెలిపారు. 'రాష్ట్రపతి వచ్చి జనసమర్ధం లేని చోట ఈవెంట్‌లో పాల్గొని వెళ్లిపోతారని వారు అనుకుని ఉంటారు. వాళ్ల ఆలోచన ఏమిటో నాకు తెలియదు. ఈ పరిణామం చాలా బాధాకరంగా ఉంది' అని అన్నారు. రాష్ట్రపతి తన అసంతృప్తిని బాహాటంగానే వ్యక్తం చేసినప్పటికీ సీఎం విషయంలో ఆచితూచి మాట్లాడారు. మమతా బెనర్జీ తన చిన్న చెల్లెలని, తాను కూడా బెంగాల్ కూతుర్నేనని అన్నారు. ఏదో కారణం వల్ల ఆమెకు (మమతా బెనర్జీ) తనపై కోపం వచ్చి ఉండవచ్చని అన్నారు.

## విడాకులు వచ్చేవరకు విజయ్ ఇంట్లోనే ఉంటాను

మరో పిటిషన్ వేశారు. నివాస హక్కులు కోరుతూ ఈ పిటిషన్ వేశారు. వివాహం తర్వాత తాము కలిసి నీలాంగరైలో నివసించిన వైవాహిక గృహంలో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ చెంగల్పట్టులోని జిల్లా కోర్టును ఆమె ఆశ్రయించారు. దీనిపై తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. విజయ్ నుంచి విడాకులు కోరడంతో ఇంట్లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వడంలేదని కోర్టుకు సంగీత తెలిపారు. తాను లండన్‌కు చెందిన వ్యక్తిని కావడంతో మరెక్కడా ఉండేందుకు అనుమతి లేదన్నారు. తనకు విజయ్ ఇంట్లో ఉండే హక్కు ఉందని కోర్టుకు వివరించారు. విడాకుల పక్రియ పూర్తయ్యేంత వరకూ నీలాంగరై ఇంట్లో ఉండేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. సంగీత ఇటీవల 28 ఏళ్ల తమ వైవాహిక జీవితానికి ఉద్వాసన పలుకుతూ వివిధ కారణాల రీత్యా విడాకులు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. విజయ్‌కు వివాహేతర సంబంధం ఉందని, అది తనకు తన పిల్లలకు అవమానంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 20న ఈ కేసు విచారణకు రానుంది. యూకేకు చెందిన సంగీత లండన్‌లో చదువుకున్నారు. 1999 ఆగస్టు 25న విజయ్‌ను వివాహమాడారు. వీరికి సంజయ్ అనే కుమారుడు, దివ్య అనే కుమార్తె ఉన్నారు. తనపై ముసురుకున్న వివాదాలపై సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ఎట్టకేలకు స్పందించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 8-3-2026


# ప్రజాసేవలో ముందున్నవారికే జీహెచ్ఎంసి టికెట్లు

### కూకట్ పల్లి నియోజకవర్గం వసంతనగర్ డివిజన్‌లో పాదయాత్ర

### స్థానిక సమస్యలపై వెంటనే స్పందించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిబండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 07 (క్రైమ్ మిర్రర్) :** ప్రజాసేవలో నిజాయితీగా పనిచేసి ప్రజాభిమానం సంపాదించిన వారికే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ టికెట్లు కేటాయించ బడతాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే భాగంగా ఆయన శనివారం వసంతనగర్ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ ప్రాంతంలో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన శ్రద్ధగా విని, వెంటనే స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నేరుగా కలిసిపోతూ వారి సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే పార్టీ నాయకుడు సాయిబాబా చౌదరి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నగర అభివృద్ధి కోసం భారీ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. హైడ్రా ఏర్పాటు కొందరికి ఇబ్బందిగా కనిపించినప్పటికీ నగరంలోని నీటి వనరులు, పార్కులు, చెరువులు, కుంటలను రక్షించడంలో ఇది కీలక పాత్ర పోషించిందని చెప్పారు. హైడ్రా చర్యల వల్ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులు, నీటి వనరులు కాపాడబడ్డాయని వివరించారు. అలాగే అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి నాయకుల స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. అదేవిధంగా కూకట్‌పల్లిలోని ప్రముఖ నల్లచెరువును సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశలో అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

కూకట్ పల్లి,మార్చి 07 (క్రైమ్ మిర్రర్): వడ్డెర సమాజానికి ఆదర్శప్రాయుడైన వడ్డే ఓబన్న త్యాగాలు, పోరాట స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాసు రవి ముఖ్య అతిథులుగా పాల్గొని, జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ హయత్‌నగర్‌లో స్థానిక వడ్డెర సంఘం నాయకుల ఆహ్వానం మేరకు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వడ్డెర సమాజ చరిత్రలో వడ్డే ఓబన్న ఒక గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. సమాజ హక్కులు, గౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు.వడ్డెర సమాజానికి గుర్తింపు తీసుకురావడం,



సమాజ ఐక్యతను బలోపేతం చేయడం కోసం వడ్డే ఓబన్న చేసిన కృషి ఎంతో గొప్పదని నాయకులు వివరించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రామాణికంగా నిలిచిందన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడగంటి కృష్ణయ్య, మామిడాల వెంకటేష్, ఎత్తరి భీమ్ రాజ్, బోదాస్ మారి, బోదాస్ విజయ్ తదితర వడ్డెర సంఘం నాయకులు, వడ్డెర బంధువులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వేసవిలోనూ నిరంతరాయ విద్యుత్

### బాలానగర్‌లో టీజీఎస్‌పీడీసీఎల్ ముందస్తు చర్యలు

**బాలానగర్, మార్చి 07 (క్రైమ్ మిర్రర్) :** భానుడి భగభగలు మొదలవ్వకముందే నగరంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ నడుం బిగించింది. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించింది. బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టేందుకు ఐడీపీఎల్ ఏఈ (ఆపరేషన్స్) మహ్మద్ అక్బర్ నేతృత్వంలోని బృందం ఇటీవల విస్తృత గ్రౌండ్ సర్వే నిర్వహించింది. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సాంకేతిక మార్పులు చేపట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయి. వేసవిలో ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి ఫ్యూజులు పోవడం, వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి విద్యుత్ శాఖ 'లోడ్ బైఫురకేషన్' వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఒకే ఫీడర్‌పై ఉన్న అదనపు భారాన్ని తగ్గించడం, పాత వైరింగ్ స్థానంలో అత్యాధునిక 'బంచ్ కేబుల్స్' ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ అక్బర్ మాట్లాడుతూ, "వేసవిలో వచ్చే ఈదురు గాలులు, అధిక వేడి వల్ల షార్ట్ సర్క్యూట్లు జరగకుండా ఈ కొత్త కేబులింగ్ వ్యవస్థ రక్షణగా ఉంటుంది. ప్రతి ఇంటికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించడమే మా ప్రాధాన్యత," అని అక్బర్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆధునీకరణ పనుల పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గులు తగ్గి, విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉంటాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా

### టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 07 (క్రైమ్ మిర్రర్):** వసంత నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ఆయన సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్ లలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావులు స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ వసంత నగర్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ ను కాంగ్రెస్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావులు శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ పాదయాత్రలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గాలి బాలాజీ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సాయిబాబు చౌదరి, నవీన్, సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావు, నాయకులు గంధం రాజు, దేశల్, రంగమోహన్, గోపాల్ చౌదరి, శివ చౌదరి, మధు, రామకృష్ణ, వినోద్, రవి కొంగర, సుధాకర్, నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా

# ప్రతి ఒక్కరు భావించాలి



### ఇబ్బందుల్లో ఉన్న మహిళల కోసం ' స్టాండ్ విత్ హర్ ' అనే నినాదం తీసుకొని వారికి అండగా నిలబడాలి

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, మార్చి 07 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న మహిళల భద్రత లక్ష్యంగా ఆమె కోసం నిలబడండి (స్టాండ్ విత్ హర్) అనే విన్నూత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కూకట్ పల్లి జేఎన్టీయూ క్యాంపస్ కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన తర్వాత సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరిగాయని, ఈ సందర్భంలో చట్టాల బలోపేతం, రక్షణ చర్యలతో పాటు మనల్ని మనం మనుషులుగా సంస్కరించుకుని బాధ్యతతో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి, గౌరవించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మన బాధ్యత తీరిపోలేదు. మహిళల ప్రాధాన్యతను గుర్తించి, బాధ్యతలను అప్పగించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నమని, రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం అన్నారు. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నాం అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్య సాధనలో మహిళల ముందడుగే కీలకం. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడంతోనే తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుంది. మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించడంతోనే ఇవన్నీ నెరవేరుతాయని అన్నారు.



# ప్రజా పాలన ప్రగతి రెండో రోజు కార్యాచరణ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఆరెగూడెంలో గ్రామంలో ప్రజా పాలన ప్రగతి రెండో రోజు కార్యాచరణ లో భాగంగా ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రంలో శు భ్రపరచడం జరిగింది అలాగే నర్సరీ కూడా సందర్శించ డం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ శారద వార్డు సభ్యులు సాపిడి రామకృష్ణ రాచమల్లమహేష్ ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# దివిస్ సహకారంతో సీసీ రోడ్లు ప్రారంభం

**చౌటుప్పల్. మార్చి 7.క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ మూడో వార్డు లింగోజిగూడెం గ్రామంలో దివిస్ పరిశ్రమ యజమాన్యం సహకారంతో శనివారం సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, మందోరి నరేష్, బండమీది మల్లేష్, మాజీ సర్పంచ్ ఊదరి నర్సింహ, పర్నె శివా రెడ్డి, మందోరి సురేష్, కొమ్ము లక్ష్మయ్య, బండమీది వెంకటేష్, బండారి ప్రవీణ్, బోసి శంకర్, ముత్యాల సునీల్, పిల్ల వెంకటేష్, కొమ్ము ప్రేమేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుమట్ల భూదాన్ బాధితులకు అండగా మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఆశ్రయం పొందుతున్న వెలుగుమట్ల భూదాన్ బాధితులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం పునరావాస కేంద్రం నుండి బాధితులను వెళ్లగొట్టే ప్రయత్నాలు చేస్తోందని తీవ్రంగా ఆక్షేపించారు. నిరుపేదలు కట్టుకున్న గూడును కూల్చివేసి రోడ్డున పడేసిన ప్రభుత్వం ఇప్పుడు పునరావాస కేంద్రం నుంచి కూడా వారిని తరిమేయాలని కుట్ర పన్నుతోందని ఆయన మండిపడ్డారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పునరావాస కేంద్రం నుండి బయటికి వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారి ఆదేశానుసారం పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు భోజన ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హెల్త్ చెకప్ క్యాంప్ ద్వారా బాధితులకు అవసరమైన విలువైన మందులను అందజేశారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి బాధితులకు స్వయంగా భోజనాలను వడ్డించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బి.ర్.ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా న్యాయస్థానంలో పోరాడేందుకు ప్రత్యేక లీగల్ సెల్ కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు కోల్పోయిన జాగాలోనే వారికి 100 గజాల స్థలం మరియు 5లక్షల రూపాయలు ఇచ్చి పక్కా ఇళ్ళు కట్టించాలని డిమాండ్ చేసారు. అధికారంలోకి రావడానికి ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు నిరుపేదల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వం బాధితులను విడగొట్టేందుకు చేస్తున్న కుట్రలకు బలి కావద్దని బాధితులను కోరారు. ప్రభుత్వం న్యాయం చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.జే.సి కృష్ణ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు,దండా జ్యోతి రెడ్డి,కూరాకుల వలరాజు, తోట రామారావు,మాటేటి నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు కొల్లు పద్మ,నాయకులు బోజెండ్ల రామ్మోహన్,దడాల రఘు, కోప్పెర నరసింహారావు ,లీగల్ సెల్ అడ్వకేట్ మేకల సుగుణరావు,యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్, మాటేటి కిరణ్, ఎస్.సి సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,ప్రచార కార్యదర్శి షకీనా,మాధవి,ఆరెంపుల వీరభద్రం, మోహన్,వీరేందర్ గౌడ్, రాధాకృష్ణ,ఉస్మాన్, వెంకట్,సతీష్,రమేష్, కోటి,బుజ్జి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 26వ వర్ధంతి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రి స్వర్గీయ కీర్తిశేషులు ఎలిమినేటి మాధవ రెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం నుంచి వేళ్ళ మోత్కూర్ - రాయిగిరి మెయిన్ రోడ్డు ప్రక్కన తిమ్మాపురం ఎక్స్ రోడ్డు వద్ద,తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఉన్నటువంటి స్వర్గీయ కీర్తిశేషులు ఎలిమినేటి మాధవ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్దుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచంద్రరాజు,మోదుగుకుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి,మామిడి సాంబారెడ్డి,అంజయ్య, మాధవరెడ్డి అభిమానులు మరియు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

### విధ్యార్థులే ఉపాధ్యాయులైన వేలా..!

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ పాత్రలలో నిమగ్నమయ్యారు. కలెక్టర్ గా దినేష్ రెడ్డి,డీఈఓగా కృష్ణవంశీ,ఎంఈఓగా సహజ, డాక్టర్గా లిఖిత, ఎస్సైగా ధనలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్గా భార్గవి, హెడ్మాస్టర్గా భరత్ కుమార్ మరియు టీచర్లుగా మానస,దీక్ష, ఆహ్నా,రేవతి,విజయలక్ష్మి,కీర్తన, శివకుమార్,రిత్విక్,అభినవ్, అభినయ్,గోపిలు వివిధ పాత్రలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ స్వపరిపాలన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం చిత్తరంజన్ ఉపాధ్యాయులు శ్రీను,సంతోష,లలిత,రాణిలు పాల్గొన్నారు.





## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన 11వ వార్డు కౌన్సిలర్

**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల:** నేరేడుచర్ల మండల కేంద్రంలోని 11 వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ షహీన్ సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాల్యంలోని పిల్లలకు వారి ఎదుగుదలకు మొదటి మెట్టు అంగన్వాడీ కేంద్రాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు బాధ్యతగా విద్యార్థి దశనుండే పిల్లలకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అలాగే అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడీ టీచర్లతో పిల్లలకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని పిల్లల విషయంలో అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని అన్నారు .ఎల్లప్పుడూ విద్యార్థిలకు సరైన క్రమశిక్షణ ఇవ్వాలని ఇంకాచేయాలి మెరుగైన వసతుల కోసం కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ ఇంజమూరి వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్ ,ఆయాలు పాల్గొన్నారు.

## ధారా నవీన్ ఆధ్వర్యంలో 10వవిద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణి






**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రం, యాదగిరిపల్లి,దాతరుపల్లి ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి 200 మంది విద్యార్థులకు కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు ధారా నవీన్ సహకారంతో మండల విద్యాశాఖ అధికారి శరద్ యామిని చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్లు,జమేటరీ బాక్స్,పెన్నులు పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న దారా నవీన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని శ్రీనివాస్,వేముల నర్సింహా, డంగు నీరజ్,భాస్కర్,బబ్బి, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## రామ్ నగర్ కాలనీలో చెట్లను తాకుతూన్న విద్యుత్ వైర్లు

### సరిచేయాలనీ కాలనీవాసుల విన్నపం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామ పంచాయతీలోని ఏడవ వార్డు అయిన రామ్ నగర్ కాలనీలో ఇండ్ల ముందు ఉన్న చెట్లను తాకుతూ ఉన్న విద్యుత్ వైర్లు. ఆచెట్లను ముట్టుకుంటే కరెంటు షాక్ కొట్టే ప్రమాదం ఉందని కాలనీవాసులు తెలుపుతున్నారు. విద్యుత్తు అధికారులు స్పందించి వెంటనే ఈ వైర్లు సరి చేయాలని పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు. తెలిపినవారిలో పాశం అనంతరెడ్డి,తదితరులు ఉన్నారు.

## అడ్డు అదుపులేని ఇసుక రవాణా

### అధికారులు ఇసుక దళారులు ములాఖాత్ ఐ దందా...????

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో పర్మిషన్ లేకుండా ఇసుక దందా యాదేచ్ఛగా చేస్తున్నను అటువైపు కన్నెత్తి చూడని అధికారులు. ఇసుక తరలించటానికి పర్మిషన్ ఉదయం 10.30 నుండి ఉండగా 10.00 కూడా కాకముందే ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఇసుక దళారులు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియకుండా జరుగుతుందా! అంటున్న ప్రజలు.




## రాష్ట్రంలో ఉన్న 63 లక్షల స్వయం సహాయక సంఘాలను లక్షాధికారి నుండి కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున కాంగ్రెసు పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దొంతరబోయిన నవ్యభాస్కర్ పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 63 లక్షల స్వయం సహాయక సంఘాలను లక్షాధికారి నుండి కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంట్,వంటి అనేక సంక్షేమాలను పథకాలను మహిళల కోసం కేటాయించిందని,తెలంగాణ వీరనారి"చాకలి ఐలమ్మ"పేరుతో మహిళా వర్సిటీ పేరు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ఒక ప్రధానమంత్రి, రాష్ట్రపతి,వివిధ రాష్ట్రాలలో ముఖ్యమంత్రులుగా మహిళలను గుర్తించి వారికి అత్యున్నత పదవి కట్టబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దోపిడీతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరిచేస్తుందని, త్వరలో మహిళలకు 2500 పెన్షన్లు ఇస్తుందని అన్నారు. మహిళా శక్తి పథకాల ద్వారా మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు కోసం ఆర్థిక సాయం అందజేస్తుందని, ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు మహిళలకు ప్రాధాన్యం యిస్తుందని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అసెంబ్లీలో మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం అయిన యాదగిరిగుట్టపైన మహిళా శక్తి క్యాంటీన్లు అవసరం వున్నదని గుర్తించి ఆయన సహకారంతో అక్కడ మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తూ, ఆత్మకూరు(ఎం) మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

# మహిళలే మహారాణులు

## పలువురు వక్తలు





**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** గతం కంటే ప్రస్తుతం మహిళలు ప్రవేశించని రంగం రాణించని రంగాలు ఏమీ లేవని అన్నింటా మహిళలు దూసుకుని పోతున్నారనీ కేవలం ఇళ్లు మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని తమ భుజాన మోస్తూ సంరక్షిస్తున్న వారంతా.. మహిళలే కాబట్టి మహిళలే మహారాణులని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని రఘునాథ పాలెం మండల కేంద్రంలో గల నిర్మాణం కానున్న సేవా లాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో వీరనారీమణుల ఆశయసాధన సమితీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహిళల ప్రాశస్త్యాన్ని, ప్రాధాన్యతను నేటి సమాజంలో వారి ఔనత్యాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించారు. తొలుత వీరనారీమణుల ఆశయ సాధన సమితీ గౌరవ సలహాదారులు, ముఖ్య అతిథి చిట్యాల స్వేత మాట్లాడుతూ.. సమాజంలో గల ద్వంద్వ ప్రవృత్తని ఎండగట్టాలని మహిళలకు తగిన గౌరవం ఇస్తామంటూనే వారిని అగౌరవపరిచే పరిస్థితుల మధ్య మనం జీవిస్తున్నామని వీటికి ఎదురీదుతూనే ప్రతిఘటనాత్మక పోరాటాలు చేయాలని అప్పుడు మనకు విజయాలు దక్కుతాయని అన్నారు. మహిళలు తలుచుకుంటే అసాధ్యమనేది ఏదీ లేదని, కుంగిపోకూడదని మన మీద ఇల్లు, సమాజమే ఆధారపడి ఉండగా మనం వెనుకడుగు వేయకూడదని అన్నారు. నేటి తరం చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మిస్సెస్ ఇండియా ఫస్ట్ రన్నరప్ ఎంఏ.ఫర్వా మాట్లాడుతూ.. పురుషులతో సమానంగా సమాజంలో ఉన్నటువంటి మహిళలు సామాన్య మహిళలుగా మిగలకూడదని అనుకుంటే వారు ముందుకొచ్చి జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని కోరారు. మహిళలు వివక్షతకు, ఆత్మ న్యూనతకు కూడా గురికాకూడదనుకుంటే వారంతా జ్ఞానం కోసం .., ఆ జ్ఞానానికి విద్యాభ్యాసన అత్యంత ఆవశ్యకత అని అన్నారు. ఇదే సమయంలో తమ ఆరోగ్యం, తమ ఆర్థిక భద్రతలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని విషయాల్లో పరిపూర్ణత సాధించాలని అప్పుడు మహిళలకు ఎలాంటి అవరోధాలు ఉండవని తెలిపారు. సామాజిక ఉద్యమకారిణి విజయలక్ష్మీ మాట్లాడుతూ.. సమాజంలో అత్యధిక సంఖ్యాక వర్గంగా మన మహిళలే ఉన్నారని గతంలో వలే కాకుండా నేడు మనం మహారాణులు గా సమాజంలో ప్రభావ శీలులు గా జీవిస్తున్నామని అన్నారు. కారణం విద్య కాబట్టి ప్రతీ ఒక్కరు చదువుకోవాలని సూచించారు. రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ.. నేడు అన్నింట మహిళలే దూసుకుని పోతున్నారని అన్నారు. మహిళలకు తగిన ప్రోత్సాహం అందజేస్తే వారు మంచిగా రాణిస్తారని పేర్కొన్నారు. మహిళల పట్ల వివక్షతను ప్రదర్శించకూడదని వారికి తగిన సహకారం అందజేస్తే మంచిదని తాను కూడా మహిళల పట్ల సానుభూతితో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటానని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ బాణోత్ భద్రు నాయర్, రఘునాథపాలెం సర్పంచ్ గాజుల క్రిష్ణ, గిరిజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ వీరన్న నాయక్ లు ప్రసంగించగా నాయకులు భూక్యా జ్యోతి, కె.స్పందన, జాన్సీ, నాగమణి, సరోజిని, బాణోత్ ఉషా, వి.భద్రమ్మ, కవిత, లక్ష్మీ, సుభద్ర, రంగమ్మ, లక్ష్మీ నాయక్, బి. లక్ష్మీ, విజయ, షరీఫా బేగం, ప్రమీల, నద్యా నాయక్, బాలు నాయక్, సంజీవరావు, దాసరి శ్రీనివాస్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, యాకేష్, విజయ, శ్రీనివాస చారీ, వీరన్న, డాక్టర్ రామకోటీ, నాగరాజు, శ్రీనివాస్ నాయక్, కళాకారులు పమ్మి రవి, ఫక్రుద్దీన్, కొమ్ము రాదా తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన - పల్లె ప్రగతిలో భాగంగా గొల్లపల్లిలో పద్మపాణి సొసైటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – పల్లె ప్రగతి' కార్యక్రమంలో భాగంగా శనివారం గొల్లపల్లి గ్రామంలో పద్మపాణి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, జెడ్.ఎస్. సుదర్శన్, ఎల్.డబ్ల్యూ. రాణి, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.?ఈ వైద్య శిబిరంలో గ్రామస్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 81 మందికి పరీక్షలు చేయగా, అందులో 64 మంది మహిళలు, 17 మంది పురుషులు ఉన్నారు. నిర్వహించిన పరీక్షల్లో ఎవరికీ ఎటువంటి అనారోగ్య సమస్యలు (పాజిటివ్ కేసులు) నమోదు కాలేదని వైద్య సిబ్బంది తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పద్మపాణి సొసైటీ చేస్తున్న కృషిని అధికారులు అభినందించారు.

## విద్యార్ది దశ చానా ముఖ్యం... స్వర్ణయుగం లాంటిది

### మునుగోడు హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం

### విద్యార్దులు కష్టపడి చదవాలి : సర్పంచ్ రమాదేవి




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా తమ విధులు నిర్వహించారు..పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా దోటి గీత, ముఖ్యమంత్రిగా యశ్వంత్, ఎమ్మెల్యేగా నాగచైతన్య, ఎమ్మెల్సీ గా తీగల చందు,పార్లమెంట్ సభ్యుడిగా బి ఐషూ , జడ్పిటిసి గా భవాని మరియు వివిధ శాఖల మంత్రులుగా ,అధికారులుగా ఉత్సాహంగా పాల్గొన్నారు..ముక్యఅతిథిగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు నైపుణ్యాన్ని వెలికితీయడానికి , స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు బాల్య దశనుండే సమాజంలో వివిధ పదవుల నిర్వహణను అనుభవంలోకి తీసుకువచ్చే కార్యక్రమం స్వయం పరిపాలన దినోత్సవం అన్నారు.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు..ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ చానా ముఖ్యమని. స్వర్ణ యుగం లాంటిది విద్యార్థి దశ అన్నారు.. ఈరోజు నిర్వహించిన విధులలో భాగంగా భవిష్యత్తులో నిర్వర్తించాలనీ ,వ్యవస్థలో ప్రాముఖ్యమైనది ఉపాధ్యాయ వృత్తి అని గుర్తుకు తెచ్చారు.. విద్యార్దులు మంచి స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు..విద్యార్థులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొనడం మాకు ఎంతో ఆనందంగా ఉందని ,వివిధ పదవుల ప్రాముఖ్యాలను తెలుసుకున్నామని,కష్టపడి చదివి మంచి పేరు తెస్తామని అన్నారు..ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు సర్పంచ్ పాలకూరి రమాదేవి తో కలిసి బహుమతులు అందజేశారు.. పాఠశాల ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మి, కే రత్నయ్య, పి వెంకట్ రెడ్డి, స్వామి రెడ్డి, సబిత, చంద్రం , బాబురావు, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# సృష్టికి మూలం -నారీ శక్తి

### " మహిళను గౌరవించే చోటే నాగరికత వికసిస్తుంది "

### ఈ మాట కేవలం ఒక నినాదం కాదు;

### ఒక జాతి సంస్కృతిని, ఆ సమాజం ఉన్నతను కొలిచే కొలమానం.




**హైదరాబాద్, మార్చి 07(క్రైమ్ మిర్రర్):** ఒక దేశం ఎంత అభివృద్ధి చెందిందో తెలుసుకోవాలంటే, అక్కడ మహిళలకు లభిస్తున్న గౌరవం, భద్రత, మరియు సమానత్వాన్ని చూస్తే చాలు.

**నారీ శక్తి -- ప్రగతికి పునాది**

ప్రపంచాన్ని ప్రేమతో నింపుతూ, కష్టాలను సహనంతో జయిస్తూ, అసాధ్యాలను సుసాధ్యం చేసే అద్భుత శక్తి స్త్రీ. కుటుంబం, సమాజం, సంస్కృతి – ఈ మూడింటికి పునాది ఆమె. ప్రతి ఏడాది మార్చి 8న జరుపుకునే 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' కేవలం వేడుకల కోసం మాత్రమే కాదు. ఇది మహిళల త్యాగాన్ని, మేధస్సును, వారి అపారమైన సేవలను స్మరించుకుంటూ, సమాన హక్కుల కోసం పునరంకితం కావాల్సిన రోజు.

**భారతీయ సంస్కృతికి స్ఫూర్తి**

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" – – అంటే ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు కొలువై ఉంటారని మన వేదాలు చెబుతున్నాయి. అమ్మగా ప్రేమను, భార్యగా అండను, కూతురిగా ఆనందాన్ని పంచుతూ.. ప్రతి బంధంలోనూ నిస్వార్థంగా త్యాగం చేసే మహోన్నత మూర్తి ఆమె. స్త్రీని గౌరవించడం అంటే కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం కాదు, ఒక సమాజాన్ని గౌరవించడం.సమానత్వమే సుస్థిర ప్రగతికి మార్గం నేడు అంతరిక్షం నుంచి ఆర్థిక రంగం వరకు, శాస్త్ర, సాంకేతిక, రాజకీయ రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అయితే, వాస్తవాలను చూస్తే లింగ వివక్ష, భద్రతా సమస్యలు ఇంకా పూర్తిగా తొలగిపోలేదు. మహిళా సాధికారత అంటే కేవలం అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాదు, నిర్ణయాధికారంలో, అభివృద్ధి ప్రక్రియలో వారిని పూర్తిస్థాయి భాగస్వాములను చేయడం. ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం వెలుగుతుంది. ఆమె ఆర్థికంగా స్వతంత్రురాలైతే ఒక దేశం బలోపేతం అవుతుంది.

**మహిళా దినోత్సవం 2026 థీమ్**

ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని ఒక ప్రత్యేక అంశంతో జరుపుకుంటారు. ఆ ఏడాది ప్రధానంగా దృష్టి పెట్టాల్సిన విషయాలను ఆ థీమ్ ద్వారా తెలియజేస్తారు. 2026 సంవత్సరానికి మహిళల సాధికారత, సమానత్వం మరియు నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా థీమ్ రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మరియు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ఈ థీమ్ ఉపయోగపడేలా రూపొందించారు. ఈసారి తీసుకున్న ప్రధాన సందేశం "గివ్ టూ గెయిన్ " అనే భావనపై ఆధారపడింది. ఒకరికి ఒకరు సహాయం చేయడం ద్వారా అందరికీ ప్రయోజనం కలుగుతుందని ఈ ఆలోచన సూచిస్తుంది. మహిళలు పరస్పరం సహకరించుకుంటే సమాజంలో మరింత పురోగతి సాధ్యమవుతుందని ఈ థీమ్ సూచిస్తుంది. ఓ మగువా! నీ ప్రేమ అనంతమైన సాగరం, నీ త్యాగం అచంచలమైన శిఖరం, నీ ధైర్యం సమాజానికి దిక్సూచి. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా, స్త్రీ సాధికారత మాటలకే పరిమితం కాకుండా మన చేతల్లో ప్రతిబింబించాలి. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత. ఆ దిశగా ప్రతి ఒక్కరం అడుగులు వేద్దాం. అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!



## పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 07:** ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు,మౌలిక సదుపాయాలను అంచనా వేయడానికి ప్రభుత్వము ఏర్పాటు చేసిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందము ఆత్మకూరు(ఎం)మండలలోని పల్లెర్ల ప్రాథమిక పాఠశాల,ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలు తనిఖీ చేసింది.ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ టి.రవి కిరణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల పనితీరుపై ప్యానల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, క్రీడలు,లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీలు,లెసన్ ప్లాన్స్,ఎఫ్ ఎల్ ఎన్,ఎఫ్ ఎల్ ఎస్,ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టర్లు,మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు,సత్తిరెడ్డి,పాఠశాల హెడ్మాస్టర్ వి కృష్ణవేణి, ఉపాధ్యాయులు మోహన్ కుమార్,సోమయ్య ,ఈ రజిత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పంపిణీ...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)**

పట్టణంలోని 4వ వార్డు చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో శనివారం వార్డు కౌన్సిలర్ క్యాదసు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పోషకాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాల అమృతం మరియు కోడిగుడ్లను పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీలకు టీటీ ఇంజక్షన్లు వేశారు.?ఈ సందర్భంగా ఐసిడిఎస్ సేవలు, లబ్ధిదారుల వివరాలను నమోదు చేసే ఎన్.హెచ్.టి.ఎస్ (చీయూ), పోషణ్ ట్రాకర్ యాప్‌ల పనితీరును కౌన్సిలర్ గారికి సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో పిల్లల ఎత్తు, బరువులు తీసి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ క్యాదసు నవీన్ కుమార్, సిడిపిఓ మమత, రాగుల పరశు రాం, కస్తూరి నరేష్, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఆశా వర్కర్లు వసంత, సంధ్య మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు

## మహిళల రక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి: సీఎం రేవంత్ రెడ్డి




**కూకట్ పల్లి, మార్చి 07 (క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం జేఎన్‌టీయూలో స్టాండ్ విత్ హర్ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. నారీమణుల భద్రత కోసం కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాదని వాటిని అమలు చేసి తీరాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని పథకాలు మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామన్నారు. మహిళ సంఘాల ద్వారా ఆర్టీసీలో 1000 బస్సులు నడుపుతున్నామని రాష్ట్రం అభివృద్ధిలో దూసుకపోతుందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపులను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ డాక్టర్ యోగితా రాణా, డబ్ల్యుసిడి కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్, శ్రీమతి శ్రీజన ఐ.ఎ.ఎస్., జెఎన్‌టియుహెచ్ వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ డిజిపి. బి. శివధర్ రెడ్డి, విజిలెన్స్ డిజి, శ్రీమతి షికా గోయల్, ఎడిజిపి, సిఐడి ఉ డిజి, ఎసిబి శ్రీమతి చారు సిన్హా, ఎడిజిపి శ్రీమతి స్వాతి లక్రా, సీపీ హైదరాబాద్ శ్రీ. వి.సి. సజ్జనార్, సీపీ సైబరాబాద్ ఎం. రమేష్ యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్, డాక్టర్ జెలాలెం టాఫెస్సే, నటుడు మరియు 'స్టాండ్ విత్ హర్' బ్రాండ్ అంబాసిడర్ శ్రీ సాయి ధరమ్ తేజ్, శ్రీమతి దివ్య మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళా దినోత్సవం



**చౌటుప్పల్, మార్చి 07, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ లో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఒకరోజు ముందుగా శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తున్న శిక్షణ కేంద్రం శిక్షకురాలు రుద్ర భారతిని శాలువాతో శిక్షణ పొందుతున్న ట్రైనర్స్ వారిని ఘనంగా సన్మానించారు. శిక్షణ పొందుతున్న మహిళలంతా కలిసి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియపరచుకున్నారు. అలాగే తమ తోటి మహిళలకు మహిళల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్ఎఫ్‌బీఎస్ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

**కుటుంబ పెద్ద మరణిస్తే రూ.20 వేల సహాయం**

**గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**బీపీఎల్ కుటుంబాలకు మాత్రమే పథకం వర్తింపు**

**ఎంఆర్‌వో కార్యాలయం ద్వారా దరఖాస్తుల పరిశీలన**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచన**




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 07:** పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ఎఫ్‌బీఎస్) ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభలు, అవగాహన కార్యక్రమాలు, ప్రచార వాహనాల ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేసి అర్హులైన కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా చూడాలని సూచించారు. ఈ పథకం కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తి మరణించినప్పుడు కుటుంబానికి ఒకసారి మాత్రమే రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేస్తారు. కుటుంబం బిలో పావర్టీ లైన్ కేటగిరీకి చెందినదై ఉండాలి. మరణించిన వ్యక్తి వయస్సు 18 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. సహజ మరణం గానీ, ప్రమాదవశాత్తు మరణం గానీ జరిగినా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబంలోని భార్య లేదా భర్త, చిన్న పిల్లలు, ఆధారపడిన తల్లిదండ్రులకు అందుతుంది. తహసీల్దార్ కార్యాలయం ద్వారా దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులు అనుమతి ఇస్తారు. పథకం కోసం దరఖాస్తు చేసుకునే వారు మరణ ధ్రువీకరణ పత్రం, మరణించిన వ్యక్తి మరియు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, బీపీఎల్ లేదా రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన పేద కుటుంబాలకు ఈ పథకం గురించి అవగాహన కల్పించి వారికి ఆర్థిక సహాయం అందేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

## మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల







**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ తల్లిదండ్రుల ఆశలను అడియాశలం చేయకుండా జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం స్థానిక మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరికీ ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తోందని, విద్యార్థులు సెల్ ఫోన్ల వ్యామోహంలో పడకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రి బాయి పూలే, ఫాతిమా షేక్ వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు మబ్బు రామరాజు, ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, సర్పంచ్ లు రమేష్ నాయక్, రవి గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఇంజమురి కరణ్, బాల్ జంగయ్య, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పోలీసులపై దాడికి యత్నించిన ఇద్దరు అడ్వకేట్ లకు డిమాండ్

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి వెంకట్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మద్యం మత్తులో పోలీసుల విధులకు ఆటంకం కలిగించి దాడికి యత్నించిన పసులూరి వింధ్యాల క్రాంతి పృథ్వీ , కందుల అంకమరావు అనే ఇద్దరు న్యాయవాదులను కల్వకుర్తి పోలీసులు అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని డీఎస్పీ వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శనివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో కల్వకుర్తి రెండవ ఎస్సై రామకృష్ణ.. సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఒక కారులో వచ్చిన వ్యక్తులు భారీ శబ్దాలతో హోటల్ వద్ద కారును ఆపి నిలిచారు. పోలీసులు వారి వద్దకు వెళ్లగా వారు కారును వేగంగా నడుపుతూ హైదరాబాద్ రహదారిపై కొంత దూరం ముందుకు వెళ్లి రహదారిపై కారును సర్కిల్ తిప్పుతూ ముందుకు వెళ్లారు. అనుమానం వచ్చిన పోలీసులు కొంతదూరం వెంబడించి కారును ఆపి పట్టుకున్నారు. ఆ సమయంలో వారు పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి యత్నించారు. ఈ ఘటనలో ఒక కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మద్యం మత్తులో ఉండి పోలీసులను దూషిస్తూ "మేము లాయర్లం... మమ్మల్ని ఆపుతారా" అంటూ బూతులు తిట్టినట్లు తెలిపారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించినట్లు తేలింది. నిందితులు



హైదరాబాద్ సైదాబాద్‌కు పృథ్వీ, కందుల అంకమరావుగా గుర్తించారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. వారి వద్ద నుండి కారును స్వాధీనం చేసుకుని జప్తు చేసినట్టు తెలిపారు. సమావేశంలో సిఐ నాగార్జున , ఎస్ఐ మాధవరెడ్డి ఉన్నారు.

# యువ శౌర్య సేన ఆధ్వర్యంలో పీఎం శ్రీ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** యువ శౌర్య సేన ఆధ్వర్యంలో పీఎం శ్రీ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన ప్రెసిడెంట్, ఫౌండర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీతగా నిలిచిన ఆయన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. పీఎం శ్రీ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎన్. శోభారాణి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ అశోక్, యువ శౌర్య సేన వైస్ ప్రెసిడెంట్ గంగాధర్, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు హర్షిని, పాషా తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ పంటల సర్వే ను శరవేగంగా పూర్తి చేయాలి: కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి డిజిటల్ పంటల సర్వేను శర వేగంగా పూర్తి చేయాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ సూచించారు. మండలం లోని ముజ్జుగూడెం, బైరవునిపల్లి లో పంటల సర్వే నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాలంటీర్ల కు పలు సూచనలు చేశారు. స్థానిక రైతు పోలంపల్లి నాగేశ్వరరావు నూతనంగా సాగు చేస్తున్న డాన్ 75 అనే వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాలేరు డివిజన్ లో డిజటల్ పంటల సర్వేను సకాలంలో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పంటల నమోదు ను ఎప్పటికనప్పుడు ఏవోలు పర్యవేక్షించాలని సూచించారు. వరి పంటలలో తెగుళ్ల పై శాస్త్రమతడిగా ఉండాలని సూచించారు. అనంతరం రైతు వేదిక లో చెత్త చెదారం ను తొలిగించేస్థాయిలో పంటల నమోదు ను ఎప్పటికప్పుడు ఏవోలు పర్యవేక్షించాలని సూచించారు. వరి పంటలలో తెగుళ్ల పై అప్రమతంగా ఉండాలని సూచించారు. అనంతరం రైతు వేదిక లో చెత్త చెదారం ను తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, వ్యవసాయ విస్తీరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కలెక్టర్ ప్రోత్సాహం





స్టడీ మెటీరియల్ పంపిణీతో విద్యార్థులకు ఉత్సాహం

లక్ష్య సాధనకు కృషి తప్పనిసరి

పీఎం శ్రీ పాఠశాలల అమలుపై ఉన్నత స్థాయి సమీక్ష

నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యం

10వ, 12వ తరగతి ఫలితాల మెరుగుదలపై ఫోకస్

అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో విద్యార్థుల్లో సృజనాత్మకత

విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి కౌన్సెలింగ్ సదుపాయం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 07:** ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య విద్యార్థులకు సూచించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు విద్యా ఫలితాలు మెరుగుపడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు తెలిపారు. శనివారం సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్, గ్రూప్స్, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్ పరీక్షలకు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కలెక్టర్ తన నిధులతో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, శిక్షణలో పొందిన నైపుణ్యాలను ఉపయోగించుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. నోటిఫికేషన్లు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లో సమయాన్ని వృథా చేయకుండా సిద్ధంగా ఉండాలని చెప్పారు. నోటిఫికేషన్ వచ్చిన ప్రతి పరీక్షకు హాజరై అనుభవాన్ని పెంచుకొని లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇదే రోజు సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఎం శ్రీ పాఠశాలల అమలు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర నోడల్ అధికారి అమన్ శర్మ, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమన్ శర్మ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం--2020 లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వృత్తి ఆధారిత విద్య, జీవిత నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగ్గా ఉన్నాయని ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. అయితే విద్యార్థుల నేర్చుకునే స్థాయిలు, విద్యా ఫలితాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా 10వ, 12వ తరగతి విద్యార్థుల ఫలితాలు మెరుగుపడేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 44 ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు మరియు మోడల్ స్కూల్స్‌లో పీఎం శ్రీ పథకం అమలవుతోందని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. పథకం అమలు, బడ్జెట్ వినియోగం, విద్యా కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం పెంపొందుతోందని వివరించారు. టెలిస్కోపులు, డ్రోన్లు వంటి ఆధునిక పరికరాల వినియోగంతో విద్యార్థులకు కొత్త విద్యా అవకాశాలు కలుగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో గ్రీవెన్స్ బాక్సులు ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పీఎం శ్రీ పథకం నిధులు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేస్తే కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్, రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం డిప్యూటీ డైరెక్టర్ జనార్దన్ రావు, స్టేట్ అకాడమిక్ మానిటరింగ్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ జావిద్, సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్లు బాలయ్య, వెంకటేశం, సునీత, కన్నా, తాజుద్దీన్, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం

### డబుల్ రోడ్ మంజూరుపై గ్రామస్తుల హర్షం

కృతజ్ఞతలు తెలిపిన గుడుగుంట్ల పాలెం , సింగారం, ఎల్లాపురం గ్రామస్తులు

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకవీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామం నుండి మూసిఒడ్డు సింగారం మీదుగా ఎల్లాపురం గ్రామం వరకు భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో సుమారు 16 కోట్ల రూపాయలతో 8 కి.మీ దూరం వరకు డబుల్ రోడ్ మంజూరైన సందర్భంగా మూడు గ్రామాల ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. దీనితో గుడుగుంట్ల పాలెం, ముసిఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.హుజుర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ అని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పర్చుటలో మంత్రి కృషి ఎనలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్,జిల్లా నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి, మండల నాయకులు నర్సింహారావు ,గుడుగుంటపాలెం గ్రామ సర్పంచ్ మునగాల రామానుజన్ రెడ్డి , సింగారం సర్పంచ్ భూపాల్ రెడ్డి, ఎల్లపురం సర్పంచ్ పెరుమాళ్ళ సురేష్, బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తీగల శేషిరెడ్డి , సింగారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ రావుల కోటయ్య, ఉప సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్పేట్ సర్కిల్లో 99రోజుల యాక్షన్ ప్లాన్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ సర్కిల్-16లో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమం నిర్వహించబడింది. పెండింగ్లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం మరియు పరిపాలనా పనితీరును మెరుగుపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో శానిటేషన్ కార్యక్రమాలపై చర్చ జరిగింది. అనంతరం ఆటో వాహనాల ద్వారా ప్రతిరోజూ గార్బేజ్ కలెక్షన్ తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం కోసం శానిటేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ అభినయ్ కుమార్, ఏఈ గంగాప్రసాద్ పాల్గొని పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,దైద రవీందర్

**రామన్నపేట క్రైమ్ మిర్రర్:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఏళ్ల ప్రదీప్ రెడ్డి పెళ్లి కుమారుని మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శిమరియు రామన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి,నార్కట్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య చెరువుగట్టు సర్పంచ్ నేతగాని కృష్ణయ్య,చెరువుగట్టు చైర్మన్ వారాల రమేష్వడ్డె భూపాల్ రెడ్డి ,గడుసు శశిధర్ రెడ్డి,సిరిగిరెడ్డి నర్సిరెడ్డి దుబ్బాక యాదగిరి రెడ్డి మీ రెడ్డి ప్రవీణ్ రెడ్డి పెద్దలు జంగయ్య నరసింహ యాదగిరి వెంకటేష్ గోయల్ రెమిడాల లింగస్వామి ఉమా శంకర్ చిరబోయిన కృష్ణయ్య యాదవ్ ఉమా శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు



# చలివేంద్రం ప్రారంభించిన జిల్లా ఎస్పీ పవార్..





**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు, నల్లగొండలోని పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద, ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ పవార్ రిబ్బన్ కట్ చేసి, చలివేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, స్వయంగా మట్టి కుండలలోని చల్లని తాగునీటిని ప్రజలకు అందించారు. ఎండాకాలంలో రహదారులపై ప్రయాణించే ప్రజలు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడకుండా, వారికి చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో, ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు డీహైడ్రేషన్ వంటి, ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉన్నందున, తరచుగా నీరు తాగడం, అవసరమైతే నీడలో విశ్రాంతి తీసుకోవడం వంటి, జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సేవే పోలీసుల ప్రధాన ధ్యేయమని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా, పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన పేర్కొన్నారు. పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటు చేసిన, ఈ చలివేంద్రం ద్వారా రోజంతా ప్రయాణికులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా, మట్టి కుండలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నిర్వహణ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు సంతోష్, శ్రీను, ఆర్ఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం

వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం అన్ని వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలనీ ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల.రామకృష్ణ ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకుడు చింతల.రమేష్ ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్,పి.డి.ఎస్.య జిల్లా అధ్యక్షుడు మస్తాన్,యూ.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బోట్ల.సాగర్ లు డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మంలోని ఖాజీపుర ప్రభుత్వ హై స్కూల్ లో విద్యార్థినిలా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హిందీ బోధిస్తున్న హర్షద్ అనే ఉపాధ్యాయుడునీ వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు నినాదాలు చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల.రామకృష్ణ,ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకుడు చింతల.రమేష్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్,పి.డి.ఎస్.య జిల్లా అధ్యక్షుడు మస్తాన్,యూ.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బోట్ల.సాగర్ లు మాట్లాడుతూ గత కొంతకాలంగా పాఠశాలలో విద్యార్థినిలా పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ,ప్రైవేట్ భాగాలపై చేతులు వేస్తూ తీవ్రంగా లైంగిక వేధింపులకు పాల్పడటం దారుణం అన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం అన్ని వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలనీ, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బుర్రా మనోజ్ పి.డి.ఎస్.యు జిల్లా నాయకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 8-3-2026


# విద్యార్థుల్లోని శాస్త్రవేతలను తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే





**ఆదిత్య హైస్కూల్ "విజ్ఞాన విస్మయ 2కె26 -సైన్స్ వండర్, త్రికళ ఉత్సవ్ - మూడు భాషల పండుగ"లో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.**

**- తరగతి గదిలో శ్రద్ధగా పాఠాలు వినే ప్రతి విద్యార్థి మేధావిగా ఎదగడం ఖాయం : ఎంఈఓ కె. శంకర్ రాథోడ్.**

**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్):** విద్యార్థులలో దాగి ఉన్న ఆలోచన సరళిని గ్రహించి వారిలోని కాబోయే శాస్త్రవేత్తలను ప్రోత్సహించే బాధ్యత వహించే ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రతి విద్యార్థి తమలోని విజ్ఞానానికి పదును పెట్టినప్పుడే భారత భావి పౌరులుగా ఎదగ గలరని ఆయన సూచించారు. శనివారం కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన "విజ్ఞాన విస్మయ 2కె26 -సైన్స్ వండర్, త్రికళ ఉత్సవ్ - మూడు భాషల పండుగ"ను రిబ్బన్ కత్తిరించి రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అత్యధికంగా పేద ప్రజలు నివాసం ఉండే ప్రాంతంలో 14 ఏళ్ల క్రితం తన చేతుల మీదుగా ప్రారంభించిన ఆదిత్య హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతి ఏట ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధిస్తూ ఇంజనీర్లుగా, డాక్టర్లుగా రాణించడంతో పాటు కాబోయే కలెక్టర్ల స్థాయికి ఎదగడం చాలా సంతోషకర విషయమన్నారు. బాగా చదువుకుని ప్రశంసలు అందుకుంటే అది మీ వరకే పరిమితం కాదని, రాజేంద్రనగర్ నియోజవర్గానికి గొప్ప పేరును, తోటి విద్యార్థులకు మంచి సంజ్ఞను ఇస్తుందన్నారు. వివిధ స్థాయిలలో దేశ సేవకు నేటి విద్యార్థులైన మీరంతా చదవుకుని రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె. శంకర్ రాథోడ్ మాట్లాడుతూ.. తరగతి గదిలో శ్రద్ధగా పాఠాలు వినే ప్రతి విద్యార్థి మేధావిగా ఎదగడం ఖాయన్నారు. ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారు చెప్పే బోధనలు అవగతం చేసుకోవాలని సూచించారు. "విజ్ఞాన విస్మయ 2కె26 -సైన్స్ వండర్, త్రికళ ఉత్సవ్ - మూడు భాషల పండుగ"లో ప్రతి విద్యార్థి ఎంతో కష్టపడి తమ ప్రతిభాపాటవాలకు జీవం పోషిన విధంగా ప్రదర్శన ఉందన్నారు. నమూనలు, రోబోటిక్స్ యంత్ర పరికరాలు, ఆరోగ్యకరమైన అంశాల వివరణలు, సేంద్రీయ ఆహారం వల్ల ఉపయోగాలు ఎఐ లోకి అడుగు పెట్టిన ప్రస్తుత తరుణంలో విద్యార్థులు ప్రదర్శించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఉస్కెమూరి నిరంజన్, అకాడమీక్ డైరెక్టర్లు అనితారామకృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, సంకూరి జయప్రకాష్, ప్రిన్సిపాల్ ఎనగాండ్ల కృష్ణారెడ్డి, రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తిపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎం. ప్రభాకరాచారి, స్థానిక మాజీ కౌన్సిలర్ సిహెచ్.కృష్ణగౌడ్, స్థానిక పెద్దలు సరికొండ వెంకటేష్, సుధాకర్ గౌడ్, అంజయ్య, కరుణాకర్,జ్యోతిశ్వర్, కొంపల్లి జగదీష్ నేత, సంకురి శ్రీకాంత్ నేత,గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట

## రీజియన్ లో అత్యుత్తమ క్లబ్ గా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** లయన్స్ క్లబ్ జిల్లా 320 ఏ రీజియన్ 1లో వైలెట్ రీజియన్ సమావేశం గోవా లోని పనాజీలో రేజింత బై వాచ్ రిసార్ట్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కు అవార్డుల పంట పండిందని క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. రీజియన్ చైర్ పర్సన్ లయన్ సంపతి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కు 12 అవార్డులు లభించాయి. అత్యుత్తమ క్లబ్ గా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఎంపికయింది. ఉత్తమ అధ్యక్షుడిగా లయన్ కే గోవర్ధన్ రెడ్డి, ఉత్తమ కార్యదర్శిగా గంప శ్రీనివాసులు, ఉత్తమ కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ అత్యుత్తమ పిఆర్ఓగా ఎమ్ఏ పాషా భాయ్ అవార్డు, ల్యాబ్ టెక్నీషియన్ లయన్ బి. సంపత్ కుమార్ అవార్డు, లయన్స్ క్లబ్ సమన్వయకర్త వీర బొమ్మ బిక్షపతి అవార్డు, పర్మినెంట్ ప్రాజెక్టు, మీల్స్ అండ్ వీల్స్, కంటి వైద్య శిబిరాలు మెగా వైద్య శిబిరాలు ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేసినందుకుగాను ఈ అత్యుత్తమ అవార్డులు లభించాయని వారు పేర్కొన్నారు. 2025 - 2026 సంవత్సరానికి గాను సేవలు అందించినందున రీజియన్ లో అవార్డులకు ఎంపిక చేసిన సిబ్బందికి సభ్యులకు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు. క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్క లయన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు మల్టిపుల్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి చైర్మన్, మాస్టర్ ఆఫ్ షేర్మని, డాక్టర్ వి దామోదర్ రెడ్డి, రీజియన్ కార్యదర్శి పి వెంకట్ రెడ్డి, చార్టర్ నైట్ చైర్మన్ కండె ఓంకారం, కే రామిరెడ్డి, జిల్లా చైర్మన్లు ఏన్నం హరికాంత్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎం చంద్రశేఖర్, బి. వెంకటేష్, అర్థం మనోహర్, డాక్టర్ సి వెంకట్ రెడ్డి, విష్ణువాస్ రెడ్డి, లయన్ గీతా నరేందర్ రెడ్డి, లయన్ చెన్న కిషన్ రెడ్డి, పారిజాత, సమన్వయకర్త వీరబ్రహ్మ బిక్షపతి, లయన్ సభ్యులు సంపత్ కుమార్, పిప్పల్ల వెంకటేష్, దూదే రాజేందర్, చేగురి వెంకటేష్, వెంకటస్వామి, గుజ్జరి నరసింహ, కటిక శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, యాదయ్య, క్లబ్ పి ఆర్ ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి నిరంజన్‌ను సన్మానించిన విఆర్4సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యాభివృద్ధికి కృషి చేసే వారికి ఉన్నత పదవులు దక్కడం సంతోషకరమని విఆర్4సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. మణికొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌కు అనదపు బాధ్యతగా మండల విద్యా శాఖ అధికారిగా నియమితులైన సందర్భంగా శనివారం ఆయనను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఎంతో ఎదుగుదల చెందినదని, మండల స్థాయిలోనే ఘనత వహించిన ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. అలాగే మేలిమి బంగారం లాంటి విద్యార్థులను తీర్చిదిద్దడంతో ఆయన కృషి ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు, సీతారాం ధూళిపాళ, దిలీప్ కక్కడ్, కుంబగళ్ల ధనరాజ్, హరినాథ్‌రెడ్డి, భానుచందర్, ప్రవీణ్, షేక్ ఆరిఫ్, సుబ్రహ్మణ్యం, కామేశ్వర్‌రావు, ముక్తేశ్వర్‌రావు తదితరులున్నారు.




# అత్తాపూర్‌లో ఉద్రిక్తత పరిస్థితి

## భూవివాదంలో ఇరువర్గాల ఘర్షణ

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయతీ




**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ రాంబాగ్ సీతారామచంద్రస్వామి భూముల వివాదంపై కబ్జా ఆరోపణలతో శనివారం ఉద్రిక్తత నెలకొంది. దేవాదాయ శాఖ, సిక్ సమాజ్ వర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. అత్తాపూర్ రాంబాగ్‌లో సర్వే నెంబర్ 354/1 నుంచి 354/ వరకు సీతారామచంద్రస్వామి దేవస్థానంకు చెందిన భూములపై పెద్ద వివాదం చెలరేగింది. సుమారు మూడు ఎకరాల దేవాదాయ శాఖకు చెందిన ఆలయ భూమిని సిక్ సమాజ్‌కు చెందిన వ్యక్తులు కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయ భూమి తమ పూర్వీకులకు చెందినదని చెబుతూ సిక్ సమాజ్ వర్గాలు కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ భూమిపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికి వందలాధి మంది సిక్ సమాజ్‌కు చెందిన వారు ఒక్కసారిగా స్థలంలోకి ప్రవేశించి చెట్లు నాటుతూ, పెంచింగ్ వేసి భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ ఘటనపై స్పందించిన ఎండోమెంట్స్ అధికారి శ్రీకాంత్ వెంటనే అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆలయ భూమిపై కబ్జా ప్రయత్నాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి వివాదం నేపథ్యంలో ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు అప్రమత్తమైయ్యారు. దేవదాయ శాఖ భూములు కబ్జా చేస్తున్న అధధికారులు మాత్రం దున్నపోతుపై నిద్రపోతున్నారంటూ స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.





# పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మాజీ జడ్పీ చైర్మన్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి శనివారంరోజు బొమ్మలరామారం మండలం బిఆర్ఎస్ నాయకుడు సురేందర్ రెడ్డి అల్లుడి వివాహంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించినారు మరియు సన్నిహితుల వివాహ కార్యక్రమంలో పాల్గొని వధువ వరులను ఆశీర్వదించినారు.

# మాంట్‌ఫోర్ట్ హై స్కూల్లో మహిళా దినోత్సవ వేడుక మరియు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం.




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మంలోని, మాంట్‌ఫోర్ట్ హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ముందుగా కేకు కటింగ్ చేసి, మహిళల గొప్పతనాన్ని సమాజ అభివృద్ధిలో వారి పాత్రను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి, సమాజానికి ఆధారస్తంభాలని పేర్కొన్నారు. మహిళల శక్తి, ధైర్యం, సేవా భావం ప్రపంచాన్ని మరింత అందంగా మార్చుతున్నాయని అన్నారు. విద్యార్థులు మహిళల గౌరవం, సమానత్వం గురించి ప్రసంగాలు చేసి, మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే మహిళల పట్ల గౌరవం చూపాలని, వారి కృషిని గుర్తించి ప్రోత్సహించాలని సందేశం ఇచ్చారు. మరియు 2025--26, విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థుల కోసం ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు రాబోయే ఎస్ఎస్‌సి బోర్డు పరీక్షలను ప్రశాంతంగా, ధైర్యంగా రాయాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ జాన్ పాల్, బ్రదర్ జోష్, బ్రదర్ థామస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రామ్ లో భాగంగా గ్రామంలోని ప్రైమరీ స్కూల్,అంగన్వాడీ కేంద్రంలను,రోడ్లు,మురికి కాలువలు శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్ వలన గ్రామాలు పరిశుభ్రతగా వుంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలొ మండల పంచాయతీ అధికారి నారగోని శ్యామ్ కుమార్ గౌడ్,పంచాయతి కార్యదర్శి ఇంజ నరేష్, ఉపసర్పంచ్ ఆశబోయిన వెంకటేష్,మచ్చ రాజు,పంది మహేష్,కొమ్ము స్వామి,మల్లెల సిద్దులు,గ్రామ పంచాయతి సిబ్బంది,ప్రజలు పాలుగోన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందున సిలికాన్ ల్యాబ్స్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లు 100 మంది మహిళా సఫాయి మిత్రలకు భద్రతా పరికరాలు పంపిణీ

## నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందున అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్, సిలికాన్ ల్యాబ్స్ సీఎస్ఆర్ సహాయంతో మరియు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎమ్‌సి) సహకారంతో హైదరాబాద్‌లో 100 మంది మహిళా సఫాయి మిత్రలకు ప్రత్యేక సాధికారతా కార్యక్రమాన్ని నిర్వహించింది. నగర స్వచ్ఛతకు అంకితమైన ఈ మహిళల శక్తి, భక్తిని గుర్తించి, వారి భద్రత, గౌరవం, నైపుణ్యాల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా కుటుంబాలు, సమాజాలు, నగరాలకు శాశ్వత ప్రయోజనాలు తీసుకురావడానికి ఈ కార్యక్రమం దృష్టి సారించింది. ఈ కార్యక్రమం మహిళా సఫాయి మిత్రలకు సురక్షిత పని పరిస్థితులు, బాధ్యతాయుత కస్టడి నిర్వహణను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టింది. 100 మంది మహిళలకు దృఢమైన భద్రతా బూట్లు పంపిణీ చేసి, కస్టడి ఇళ్ల సురక్షిత నిర్వహణ, డిస్పోజల్ పద్ధతులపై అంతర్వాహినీ అవగాహన సెషన్ నిర్వహించారు. ఇది వారి పని ప్రమాదాలను తగ్గించి, రోజువారీ రక్షణను మెరుగుపరచి, పర్యావరణ బాధ్యతాయుత అలవాట్లను పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. సిఎమ్‌సి, సిలికాన్ ల్యాబ్స్, అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్



ప్రతినిధులతో పాటు మహిళా సఫాయి మిత్రలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నర్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. ఎస్ రవి పాల్గొన్నారు. నర్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సహకార కార్యక్రమాలు స్వచ్ఛత అవసరాలను బలోపేతం చేస్తూ, సమాజానికి అంకితమైన మా మహిళా సఫాయి మిత్రల శ్రేయస్సును పెంచుతాయి అని అన్నారు. అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రాజెక్ట్స్ హెడ్ ఇలా జోసెఫ్, మా స్వచ్ఛత వ్యవస్థకు వీరు వెన్నెముక. వారి ఆరోగ్యం, భద్రత అవసరాలు తక్కువగా గుర్తించబడతాయి. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన రక్షణ పరికరాలు, సురక్షిత కస్టడి నిర్వహణ జ్ఞానాన్ని అందించి, వారి అమూల్య సేవను గుర్తుచేస్తున్నాం అని తెలిపారు.

# మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ ఇచ్చి గౌరవించిన మోదీ ప్రభుత్వం-కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్

## మహిళా భద్రతలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



**గండిపేట(క్రైం మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. భారతీయ సంస్కృతిలో మహిళకు ఎప్పుడూ అత్యున్నత స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. మహిళ అంటే త్యాగం, ధైర్యం, సేవ, సహనం యొక్క ప్రతిరూపమని చెప్పారు. ఒక కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళ బలంగా ఉండాలని, సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళకు గౌరవం, అవకాశాలు ఉండాలని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో మహిళల అభివృద్ధి, భద్రత, స్వయం సమృద్ధి కోసం అనేక కీలక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని శేఖర్ ముదిరాజ్ తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నారని చెప్పారు. అలాగే పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని మహిళల గౌరవాన్ని మరింత పెంచిన నాయకుడు మోదీనని ఆయన అన్నారు. ఒకవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే, తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు సరైన భద్రత, గౌరవం కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నదని అన్నారు. మహిళల గౌరవం, భద్రత మాటల్లో కాదు... చర్యల్లో చూపించాలి ఆ దిశగా మోదీ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది అని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా మహిళల గౌరవం, హక్కులు, భద్రత కోసం మరింత కట్టుబాటుతో ముందుకు సాగాల్సిన రోజుగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిస్తున్న మహిళలను సత్కరిస్తూ మహిళా సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని శేఖర్ ముదిరాజ్ తెలిపారు.

# రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేం నరేందర్‌రెడ్డిని సన్మానించిన టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ నేత, ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆయన నివాసానికి చేరుకొని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ మామిడి నర్సింగ్‌రావు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిడి ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైకేల్‌రెడ్డి తదితరులున్నారు.

# ఏటిజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## ప్రారంభించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట(క్రైం మిర్రర్): కటేదాన్ డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్‌లో సీనియర్‌నాయకుడు సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఏటిజీ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉచిత శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా ఇలాంటి శిభిరాలు నిర్వహించేందుకు ప్రోత్సహం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల భాస్కర్, నవారు మురళీ రెడ్డి, గోపాల్‌నాయక్, భూషణ్, ప్రభుదాస్, గురుస్వామి, రంజిత్‌సింగ్, భరత్, రమేష్‌రెడ్డి, కురుమూర్తి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్

## పాల్గొన్న కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్

**గండిపేట(క్రైం మిర్రర్):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం శంషాబాద్‌లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్--2026 శిక్షణ శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరం పార్టీ బలోపేతం, కార్యకర్తల సామర్థ్యాభివృద్ధి, ప్రజలతో మరింత సమర్థవంతంగా పని చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీరు బీజేపీ అధ్యక్షులు మహేష్‌యాదవ్, సీనియర్ నాయకులు మహాలింగం, మల్లారెడ్డి, నరేష్‌యాదవ్ కూడా పాల్గొని శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత వ్యవస్థ బలోపేతం, బూత్ స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను విస్తరించే విధానం, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు ఎలా ముందుకు రావాలనే అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. అదేవిధంగా దేశాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని ఈ శిక్షణలో వివరించారు. పార్టీ భావజాలం, సేవా దృక్పథం మరియు ప్రజా సేవ పట్ల కట్టుబాటు కలిగిన నాయకత్వాన్ని పెంపొందించడమే ఈ శిక్షణ శిబిరం ప్రధాన ఉద్దేశ్యమని నాయకులు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ద్వారా కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలపై మరింత అవగాహన కల్పించడంతో పాటు,



భవిష్యత్తులో ప్రజల మధ్య మరింత చురుకుగా పనిచేయడానికి ప్రేరణ కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, సేవెళ్ల మహేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం కావాలి: డీఈవో రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్యార్థులు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా తీసుకుని పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి పాఠశాలల గదులు, ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. చెత్తను తొలగించి పాఠశాలలోని ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాలల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత అలవాట్లు నేర్పితే భవిష్యత్తులో వారు బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పారిశుధ్య సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని చెప్పారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి డస్ట్‌బిన్‌లో వేయాలని విద్యార్థులకు సూచించారు. గాంధీజీ చెప్పిన పరిశుభ్రత సూత్రాలను ప్రతి విద్యార్థి జీవితంలో పాటించాలని ఆయన తెలిపారు. ఎవరైనా రోడ్డుపై లేదా పాఠశాల ప్రాంగణంలో చెత్త వేస్తే దానిని తీసి సరైన ప్రదేశంలో వేయడం ద్వారా



సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని చెప్పారు. అలాగే మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాలకు పాఠశాలలలో సేకరించిన చెత్తను తరలించేలా ప్రతి ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని డీఈఓ సూచించారు. పాఠశాలలలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానాస్పద లావాదేవీలపై ఏసీబీ దృష్టి

## శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ కార్యాలయ తనిఖీల్లో గుర్తింపు

## అనుమతి ఫైళ్లలో జాప్యం

## అక్రమ నిర్మాణాల కేసుల్లో చర్యలు నిలిచినట్టు గమనిక

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ :** శేరిలింగంపల్లి జోన్ సర్కిల్–49 డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన తనిఖీల సందర్భంగా కొంతమంది అధికారులు మరియు ప్రైవేటు వ్యక్తుల మధ్య అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించింది. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ విడుదల చేసిన ప్రకటనలో ఈ అంశంపై మరింత విచారణ అవసరమని పేర్కొన్నారు. తనిఖీల్లో భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం కూడా గుర్తించినట్లు వెల్లడించారు. డిసెంబర్ 2025 నుంచి వచ్చిన 285 దరఖాస్తుల్లో 134 అనుమతులు మంజూరు కాగా 21 తిరస్కరించబడ్డాయి. మరో 63 దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. అక్రమ నిర్మాణాలపై వచ్చిన 63 ఫిర్యాదుల్లో కొన్ని కేసుల్లో రెండో




నోటీసుల తర్వాత కూడా చర్యలు తీసుకోలేదని గుర్తించారు. కొన్నిచోట్ల కేసులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండగా మరికొన్ని ఏడాది దాటినా తుది నిర్ణయాలు వెలువడలేదని పేర్కొన్నారు. నోటీసుల జారీ ప్రక్రియలో కూడా పలు లోపాలు గుర్తించినట్లు ఏసీబీ తెలిపింది. కొన్ని కేసుల్లో రెండో నోటీసు ఇవ్వకపోవడం, మరికొన్నింటిలో నోటీసు సిద్ధం చేసినప్పటికీ అందించకపోవడం గమనించినట్లు వెల్లడించింది. తనిఖీల్లో బయటపడిన అంశాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించి తదుపరి చర్యలు సూచించనున్నట్లు అధికారులు తెలిపారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.